ఆంధ్రభూమి వినోదవిజ్ఞానసంపుటి

ఆదివారం 8-8-1965

కథాగాన ప్రకాశిక

(క్రిందటివారం తరువాయి)

(12)

శాళ లయా ఫలము

శాళగతుల యొక్కయు. శాళ గర్భితగా జాతరమధ్య గత శాలము యొక్కయు సామ్యము సంగీతశాస్త్రమున 'లయ' అనబడును. ఇది కేవలమహో గమ్యమ్యము. దీని యొక్క రూపము శాలముకనుక రూపములేని శాలమునకు శాళము యొక్క ప్రయుక్తి పగుణము. శాళగతి మొదలగు అంగ క్రియలు ప్రకృతులు గాన మునందును వాద్య వృత్యములందును శాలసామ్యము మూర్తీభవించును. శబ్దములందును ఛందస్సులందును శాళము యొక్క నియమములున్నవి. నియమములు లోపించిన భాషణముగాని గాన పృర్యవాద్యములుగాని అవలయ కలవియై నిష్ఫలములగును. రోగవంతులయందు భయభ్రాంత మూఢ చిత్తులయందును, దుష్టులయందును, పాపక్రుత్తులయందును, పిశాచగ్రస్తులయందును అవలయ, రూపము ధరించును.

ధర్మాచారులు, అధ్యయన పరిష్కులు ఉత్తమ గాయకులు కవిపరేణ్యులు బ్రహ్మనిష్ఠులు, పరోపకార పరాయణులు కరుణాకరులు, మంత్రవేత్తలు. వాద్యవాదనవ్యాగ్రేసరులును లయానుభవము కలవారై తేజోవంతులు ఓజోవంతులుగానుందురు. వివిధ లయాస్వరూపములను ఆత్మయోగ సాధనముగా నుపాసించువారే గాన సిద్ధులు గానారీకులలోలయనునియమనము సేయుటయందు అనుకూలించు ధ్వని విశేషములు కలిగినది కనుకనే మురజ భారతీయ వాద్య విశేషములలో గణ్యతను స్వీకరించుకొనినది,

లయ స్వరూప రహస్యజ్ఞుడు తనలో నిత్యము అరుగుచుండు ఉచ్ఛ్వాసనిశ్వాసములయందును. పాదవ్యాపారములయందును. వంతత సంభాషణములందును. గాన నృత్య వాద్యములందును, ఇన్నియేల మనోవాక్కాయా కలాపములయందు లయను (సామ్యమును) అనుభవించి యా శ్వాసందము నకు ఇతరులకును లోబడి ఉండు సమర్థుడగు, అతడు ఆచార్యుడు.

"వీణావాదన తత్వజ్ఞః శ్రుతిజాతి విశారదః
శాళజ్ఞశ్చ ప్రయాసేన మోక్షమార్గం పదచ్ఛతి"

అనెడు అభియుక్త వచనము చేలయానుభవము మోక్షప్రాప్తికి సన్నిహిత మార్గము.

సంగీత విద్యగాని అభ్యాసమునందు శ్రమము. సిద్ధియందు అభ్యాసము కలిగినదై యుండును. సిద్ధికి ప్రభ్యాసము సాధనము కనుకనే వీణావాదనమునందు శ్రుతియందు అక్షరకాల నియమముకల జాతుల యందును, శాళ ప్రయోగమందును లయస్వరూప విశేషములను తెలిసిన వాడు తత్వజ్ఞుడై ముక్తి మార్గమునందు శ్రమలేకుండ ప్రవేశించును

ఇట్టి విశేషానుభవములుగల కథలను గానముచేయుటచే కథాగానమువర్ధిల్లుక్తిదాయకమై పవిత్ర కళాత్మకమైనది. కళాతత్వమును అనుభవించువాడు కళాపరిపూర్ణుడు. అతని శీలములో సామ్యముండును.

నిత్యము అనుష్ఠింపతగిన పట్కర్మలలో ముఖ్యమైన బ్రహ్మయజ్ఞమునందు "వైశ్వానరం వ్రాతపతిం" అను మంత్రము కథాగానమును స్ఫురింపచేయుచేయగును. జగద్గురు శంకరభగవత్పాదులును.

"స్వయ మహమపి చిత్రైర్నృత్య వాదిత్రగీతై
ర్మృగపతి భవదీయం మానసం రంజయామి"

"ఓతల్లి! నేను కూడా నృత్యములైన వాద్యగానములచే నీ యొక్క మనసు నుపలింపచేయుదును" అని బాలా త్రిపురసుందరి మానసపూజా స్తోత్రమున సంగీతకము నెఱపుటయందు తనకుగల మక్కువ నెఱుకచేసెను. కథాగానము వాల్మీకి మహర్షి ఆదికావ్యము. విశ్వకీర్తి మూలము.

వాల్మీకి ఆదికవి

ప్రాతఃసమయ వారందోపకళమున తపమొనర్చెను. అతని శరీరముపై చెదపుట్టలెక్కెను. చిరకాలమునకు మహర్షి నారదమహర్షి మొదలగిన శ్రీ రామచరితస్మరణమును విని పుటకుండి బహిర్గతుడై వాల్మీకి యనులెను. ఒకనాడు శిష్యుడైన భరద్వాజునితో తమ పాదిలో స్నానమాచరించి అనుష్ఠానముడై ఉండమున నొకచెట్టుపైకెగబ్రాకి రెండు క్రౌంచ పక్షులలో మగపిట్టను కిరాతుడు హతమొనర్చుట చూచెను. అది విలవిల కొట్టుకొని యుసురు విడుచుట చూచెను. మహర్షి హృదయము జారి జాలికలిగినది. అపుడప్రయత్నముగా ఒక శ్లోకము.

"మానిషాద ప్రతిష్ఠాంత్వ మగమః
శాశ్వతీః సమాః
యత్ క్రౌంచ మిథునాదేకమవధీః
కామమోహితం"

అని అప్రయత్నముగ హఠాత్తుగ అమహర్షి నోట నుచ్చరింపబడెను. అంతలో కిరాతుడు మ్రతిచెందెను. మహర్షి మనసు చివుక్కుమన్నది. ఇదేమిటి? ఇదా నా తపస్సుకు ఫలము? నేను ఈ విధముగ జరుగవలెనని కోరలేదే. అపలే దుఃఖముతో కుళ్ళిపోయున్న ఆ అపక్షినిచూచినాకునుదుఃఖము కలిగినది. ఈ శ్లోకము నా నోటి వెంటవచ్చినది. ఇందులో ఈ యర్థ మేయున్నదా? ఇందులో ఇట్టి దుఃఖము కలిగించునట్లు గాక శుభము కలిగించ అర్థము వెలయుగాక "అని చింతాక్రాంతమతియై స్వీయాశ్రమము చేరుకొని యోచోకూరుని ఏకోద్ధరుల చెప్పుకొనుచుండెను. శ్లోకములో శుభమైన శాశ్వర్యము కలగుటే మహర్షి సంకల్పము. అదేధ్యానము. చతుర్ముఖుడు ప్రత్యక్షమై వాల్మీకి! "నీ నోటివెంట వచ్చిన వర్ణవ్యక్తి నా ఛందస్సు (వేదము) లలోనిదే. శ్రీరామచరిత్రమును సంపూర్ణంగా వ్రాయుము. ఈ చరిత్ర యెన్నంత శాలము నీవువాచ ప్రపంచపడిన ఊర్ధ్వాధోలోకములలో ఉండగలవు (శ్రీ మద్రామాయణము

"కథాగాన కళాప్రపూర్ణ"
"పండిత హరిదాస హంస"

పాతూరి మధుసూధనరావు

2-37 శ్లో) అని బ్రహ్మ అంతరాన మరియొనము వాల్మీకి మహర్షి సమాధురములు కలిగివాలుగు పాదములతో నున్న ఆ శ్లోకము నే మాటి మాటికి మననము చేయుచుండెను. ఆ మునికి శ్రీ మద్రామ చరిత్రమంతయును ఆ శ్లోకములోనే యున్నట్టుతోచెను. ప్రాగ్రములుగా శుభలుపరచి కూరుని ధ్యానవిష్ఠుడై కావ్య రచనమునకుపక్రమించెను ఆ నిష్ఠతో శ్రీ రామమూర్తి సీతాలక్ష్మణులతో వనవాస మొనర్చునపుడు వారి నవ్వులు, సంభాషణములు మొదలగువన్నియు వాల్మీకి చూచి యథాతథముగా శ్రీ మద్రామాయణమును వ్రాసెను. ఇది కథ. ఇక ఈ విధమున శ్రీ మద్రామాయణ రచనతోడనే వాల్మీకి ఆది కవి యయ్యెనని కీర్తి ఆ మునికి కలిగెనా? సమాధుర వృత్తములు వాల్మీకి కన్నముందు లేవా? అని సంశయము. వాజసనేయ సంహిత, శతపథ బ్రాహ్మణము ఇతరేయముందు శ్రుతులైన మనువు మొదటిస్మృతికర్త. మనుస్మృతి ద్వాదశాధ్యాయ పరిమితముగనున్నది. అది ఛందోబద్ధము. మాత్రనిబంధమని కొందరనినను అది అభ్యాహారమేకాని నిజముకాదు. ఇట్టు ఛందోబద్ధముగా నుండుటలో ప్రథమతాంబూలము మనువునకును ఇవ్వనవసరము లేదు. మనుస్మృతికి ప్రమాణ భూతములైన శ్రుతులలోను సమధాదాధర వృత్తములున్నవి.

యోనిమన్యే ప్రకృత్యాంతే శరీర
స్యాయ దేహినః
స్థాణుమన్యే ప్రపద్యంతే యథాకర్మ యథాశ్రుతం"
కఠోపనిషత్తు)

ఇట్టు ఛందస్సులుండగా వాల్మీకిని ఆది కవి యనుట సమధాదాధర నిబద్ధమగు శ్లోకమును ఉచ్చరించిన సూత్రము పొగుచు? వాల్మీకి తనరచనలో మనవుని పలుతావుల స్మరించెను. మనువుకు లక్షిత వాల్మీకికెట్టు కలుగును? అన్నచో ఇది విచారణీయాంశము.

"సమానో మంత్రః సమితిః సమానీ,
సమానం మనః సహచిత్తమేషాం,
సమానం మంత్రమభిమంత్రయే వః
సమానేన వో హవిషాజుహోమి"
ఋ 1-191-3

మంత్రము సమానమైనది. మంత్రపాఠము సమూహము సమానమైనది. పంక్తిలుము మనస్సు సమానమైనది. ఓ దేవతలారా! మిమ్ములను పిలుచుచున్నాను. హవిస్సు సమానముగా హోమము నొనరింతును. ఇట్టి మంత్రము ఇచట సమశబ్దముచే సమమైన కాలమనుసమయి అవక్రస్థితి యనియు అల్పాధిక దోషములేనిదనియు శాస్త్రైశ్వర్యము. శాళ లయానుకూల గతికి మంత్రోచ్చారణమున అన్వయించవగును.

వాల్మీకి తన శ్లోకమును పునః పునః పఠించుటచే అనగా అభ్యాససిద్ధిచే తంత్రీలయ సమన్వితముగా ఆశ్లోకము గోచరించినది. కనుకనే తంత్రీలయ సమన్వితశ్లోకోద్భవతు వా న్యథా" అని కోరుకొనెను. శ్లోకము ఛందోబద్ధముగా పూర్వమే యున్నది కాని తంత్రీలయ సమన్వితములనగా వాల్మీకికన్నముందు వారెవ్వరును గ్రహించలేదు. శ్లోకములో ఉద్భవించు శ్లోకములో ఉ భార్థము కలుగవలెనని పడిన పరితాపము అంతపరిణామము చేయుటకు హేతువైనది మొదట ఆ పార్థముకల శ్లోకము పరిశీలనమున ఉదిష్ట శ్రీ రామకథార్థము కలదైనది

శాపార్థము:- నిషాద! = మగపక్షిని చంపిన కిరాతుడా శాశ్వతీః సమాః = చాల సంవత్సరములు, త్వం = నీవు ప్రతిష్ఠాం = స్థితిని, మాగమః = పొందలేదు! (మరణించుము) యత్ = ఏలనగా, క్రౌంచమిథునాత్ = కొంగల జంటలో. ఏకం = మగదానిని. కామమోహితం = కామముచే ఒడలు తెలియని దానిని. అవధీః = వధించినావు

(శ్రీరామకథార్థము;- మానిషాద = లక్ష్మికి నివాసమైన శ్రీరామన్నారాయణా! త్వం = నీవు శాశ్వతీః సమాః = చిరకాలము. ప్రతిష్ఠాం = నిలుకడను అగమః = పొందితివియత్ = ఏలనగా క్రౌంచమిథునాత్ = కుటిలభావముగల రాక్షస దంపతులతో కామమోహితం = కామముచే ఒడలు మఱచిన, ఏకం = మగజానిని అవధీః = వధించితివి॥ ఇది ఆశీస్సు—

"ఆశీర్మన్త్రీయావస్తు
సిద్ధేశోవా సవిమన్యుభే"

కావ్యమును ఆరంభించినప్పుడు ఆశీస్సుగాని నమస్కారముగాని వస్తువు నిర్దేశించుటగాని జరుగవలెనుట సంప్రదాయము "మానిషాద" అను శ్లోకములో ఆశీస్సు వస్తు (రామాయణ కథ) నిర్దేశము ఉన్నవి. విశేషించి తంత్రీలయ సమన్వితమగా పార్థకత చెందినది అదిచతురశ్ర జాతిరూపక శాళలయాను గతి కలిగినది. ద్రుతము అలము అశాళమునకు అంగసంజ్ఞలుకదా. ద్రుతమునకు 2 అక్షరములును, చతురశ్ర జాతి లఘువున 4 అక్షరములును కలిని అవృత్తమునకు 6 అక్షరములయ్యెను. ఈ శ్లోకము

"మానిషాద!
ప్రతిష్ఠాంత్వ
మగమఃసా
శ్వతీః సమాః
యత్క్రౌంచమి
థునాదేక
మవధీః కా
మమోహితం"

ఇట్లు పాదమునకు 6 అక్షరముల చొప్పునవచ్చి ఈ ఛందస్సు 24 అక్షరములు కలదగుటయు, ఈ వృత్తము అనుష్టుప్ అనబడెను. మరియు గాయత్రి మంత్రము 24 అక్షరములు కలదగుటచే శ్రీమద్రామాయణము 24వేల శ్లోకములుగా రచింపబడి వాల్మీకిమహర్షి ఆదికవియయ్యెననుటకు కారణము శ్రీ మద్రామాయణము గేయకావ్యమగుటయని మరలమరల చెప్పకక్కరలేదు

ఆదికవి మనస్సు తనకావ్యమును లాలర్వశ్రావ్యము చేయవలెనని పరితపించినది. ప్రయోగార్థము లేవనకన్నారను అరాటము ఎక్కువ వైనది. రచయితయే తగినవారికి శిక్షణనిచ్చి ప్రకటింపచేయవలెనని మహర్షి ఆశయము.

కుశలవులు అది కథాగాయనులు

మహర్షి ఆశయమును నెరవేరినది జానకి గర్భవతియై వాల్మీకి ఆశ్రమమునకు చేరినది. కావ్యనాయకుడైన శ్రీరామమూర్తియె ధర్మపత్నిమరణమునతో ఇచటికి సంపించుటజరిగినది ఇదంతయు ఆ మహర్షి కావ్యఫలము. దైవఘటన. ఇరువురు పిల్లలు జన్మించిరి. వారు కుశలవులు. కుశీలవులును. వారికిముందుగా ఉపనయనములు ఆశ్రమములోనే వేసి వేదాధ్యయనము చేయించెను. ఆ మహర్షి వేద ఉపాధ్యాయుడు. అధ్యయనము చేయుకున్నచో ఆ కావ్యమునందు అపూర్వ కల్పన జరుగునని మహర్షికి సంశయ మున్నది. పిల్లలు కుశలవులు. మేధావులు వేదములయందు పరినిష్ఠితులైనవారు. వారితన కావ్యము ద్వారా వేదధర్మ ప్రచారము చేయుచుటకు శిష్యులనుగా పరిగ్రహించెను (రామాయణ బాల 4 సర్గ) ఎన్ని తరవల చదివినను మరలచదువవలెను అభిలాష నీ భావము ఎన్నిరితుల గానము చేసినను మరల గానముచేయు అభిలాషచి. ఆ మహాకావ్యమున కలుగుచునే యుండును అది అపూర్వ శిక్షణ వారు అపూర్వ విద్యార్థులు. ఆ కావ్యమున తర్క వ్యాకరణ మీమాంసా శాస్త్రములు గర్భితములుగ మన్నవి. పరిజ్ఞాతుల భావానుకూలముగ ఆ రచనయందు శోభించుచుండెను. శ్రుతులయందు మేళమొనర్చి చేయుచున్నవారి గానము లయ సమన్వితముగనున్నది. శృంగార, కరుణ హాస్య రౌద్ర, భయానక, వీర, బీభత్స అద్భుత శాంత రసములు ఆ శ్రీమద్రామాయణ మహా కావ్యమున రూపము ధరించినవి। బాల కుశలవులు పండితులు, రసజ్ఞులు, కళాప్రపూర్ణులు। ప్రపదమముగ గురువన్నిధిలో ఆశ్రమములోనే ఆశ్రమముగా గానముచేసిరి। పవిత్ర రామాయణ కథాగానమును శ్రవణీయంచుటకు అనేకులు మహర్షులు సభలో ఉపవిష్టులై యుండిరి। మహర్షి యుపదేశము బీరువోనట్లు కథాగానము జరుగుచున్నది। సాహిత్యమును ఏ యే రాగమున ఎంతధ్వనిలో ఏ యే శాలమానమున గానము చేయవలెనో వారికి సరములకు పట్టిన విద్యగా ప్రకటితమగు

(మిగతా 4వ పేజీలో)

చీకటికోణాలు

గ్రడియారం ఆరు గంటలు కొట్టింది. పిచ్చివాడు ఒక్క కేకవేశాడు. రయ్యున తోసుకుంటూ వేగ పడ్డారు పిల్లలు మార్తాండుడు తన పవిత్ర కిరణ సముదాయమును మెల్లి మెల్లిగా సమీకరించు కొంటున్నాడు. చల్లని మలయమారుతము చెవులను జాలి గుసగుసగా తీయ తియని రహస్యములతో దక్కిలిగింతలు పెట్టడానికి ప్రయత్నిస్తోంది దూరంగా కృష్ణవేణి తన నల్లని శిరోజాలను ఒక్కసారిగా రూపించి భాస్కరుని కిరణాలతో పీటి జాలు తళుక్కు మంటుంటే శిరికే లేనట్లుగా వయ్యారంగా పరవళ్ళు తొక్కుతూ పరిగెత్తింది కూటికై పాలేని ఒక బిచ్చగాడు కళ్ళులేని కలోదిని జాబు బిచ్చం బిచ్చం అంటూ వేదాంత గీతం పాడుకుంటూ కర్రను తటుకుంటూ వెళ్ళిపోతున్నాడు ప్రశాంత వాతావరణంతో పచ్చ లాటు గోల గోలగా వీచిలోని రేడియోమంచివస్తున్న హిందీ పాటలను అనుకరిస్తు మార్చేసుకుంటూ పిచ్చివాడి వెంట ఆడుకుంటూ గోలగా అరుస్తున్నారు కొంటె కోణంగులు.

తన నదుటిన పర్వదిన చెమటను కేబు రుమాలును; తీసుకొని మెల్లిగా ఒత్తుకుని ప్రక్కకు చూశాడు మూర్తి శాంతి తన గుండ్రని తెల్లనిముఖాన్ని మోకాళ్ళ మధ్య ఇరికించుకొని పిచ్చి గీతలు గీస్తోంది ఇసుకలో గాలికి రెపరెప లాడుతున్న ఆమె నల్లని శిరోజాలు దెబ్బ తడికి ఒత్తుకుపోయి లేవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాయి తళుక్కున ఒక చెమట బిందువు మెరిసింది సూర్య శాంతిలో.

గట్టిగా నిట్టూర్చి "వెళదామా" అన్నాడు మూర్తి

"ఊ" చీర కుచిళ్ళు దులుపుకుంటూ లేచి నిలుచుంది శాంతి ఇద్దరూ నిశ్శబ్దంగా మెల్లిగా నడుచుకుంటూ బయలు

పి. రాజేశ్వరి

దేరారు. కీచుమంటూ పరిగెత్తింది జీపు శాంతి ప్రక్కగా.

రోడ్డు మలుపు తిరుగుతూ ఆలోచించుకొని చెబుతావు కదూ అంటూ అశగా చూశాడు మూర్తి

తలెత్తకుండా "ఊ" అంది ముఖం ప్రక్కకు తిప్పుకుని కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ

"ఊ వస్తా" సైకిళ్ళెక్కాడు మూర్తి దుఃఖాన్ని దిగ మింగుతూ తనచుకొని ఇంజాలను సైకిళ్ళను మోటార్లను తప్పించుకొంటూ నడిచింది శాంతి.

తన జీవితాన్ని గుర్తించిన జలో చన్లు శాంతి మస్తిష్కాన్ని తొలచివేస్తున్నాయి. అవి తను మ్యాట్రు ఫైనల్ పరీక్షలు రాసి ఫలితాలకోసం ఎదురు చూసే రోజులు ఒక రోజు తండ్రి రామశాస్త్రి సంతోషంతో ముఖం చేటంత చేసుకొని ఇంటి కొచ్చాడు. తండ్రి చేతిలో మంచి మల్లెపూల పొట్లం అందుకుంటూ చిత్రంగా చూసింది తండి ముఖం నిండుపున్నమరట గ్రుచ్చి గ్రుచ్చి చూస్తూ లోకి శాంతి బుర విసాంలోంచి అంది అల్లి.

ఏ చూపుల్ని భరించలేక "ఎవరి కేమిటి" మెల్లిగా అడిగింది శాంతి అయ్యో పిచ్చితల్లి ఎవరికేమిటి నిన్నే తన మామూలు ధోరణిలోకి వచ్చి నిమక్కుంది సీతమ్మ

తల గిర్రున తిరిగిపోయింది. ఇదేమిటి తన్ను చూడటానికి వస్తున్నారా? రంగు రంగుల స్వప్నాలతో ఉజ్జ్వల భవిష్యత్తు మీద కలలుకనే తరుణం వెళ్ళా? ఏవన చదువు? గుండె బంగాళంగా కొట్టుకుంది కళ్ళనీళ్ళు గిర్రున తిరిగాయి. అగాధమయిన ఊబిలోకి దిగిపోయింది ఆశ శాంతి గాలు ప్రేదపెట్టి పడక గదిలోకి వచ్చి ప్రక్క మీదపడి వెక్కి వెక్కి ఏడ్చింది శాంతి. పాధించలేనిది లేదనే ధైర్యం రక్తంలో పొంగులు వారే తరుణంలో కట్టుకొన్న ఆశలన్ని పేకమేడల్లా కూలి పోయాయి. మూగ పోయింది శాంతి హృదయం. తల్లి తండ్రి సంతోషానికి కారణం ఇదన్నమాట జాలు కన్నీళ్ళను వారే తుడుచుకోలేక పోయింది.

మెల్లిగా అడుగులో అడుగేసుకుంటూ లోపలికొచ్చి తల మీద చేయి వేసి నిమిరాడు తండ్రి తండ్రి హృదయంపై తలవాల్చి వెక్కి వెక్కి ఏడ్చింది శాంతి. నిశ్శబ్దంగా శాపేవు మాటాడకుండా ఊరుకొన్నాడు రామశాస్త్రి.

చూడమ్మా శాంతి మెల్లి చుబుకాన్ని పటుకొని తల ఎత్తాడు తండ్రి

చూడమ్మా శాంతి నీ ఆశ తీర్చలేక పోతున్నాను నీ లాంటి బిడ పుట్టడం నా పూర్వజన్మ సుకృతమే నమ్మా అందరిలాగా చదివించలేక పోతున్నాను. నా మనస్సు ఎంత బాధతో సుళు తిరిగిపోతుందో నీకు తెలియదు శాంతి, తెలియదు. నీ తరువాత రాధి అప్పుడే పెద్దదయి కూర్చుంది. నిన్ను ఇంతా చదివించాలంటే ఎట్లాగమ్మా? ఆలోచించు తల్లి నిన్ను వదిలించుకోవాలనిశాదమ్మా ఈ అసహాయుడ్ని మన్నించు" గద్గదికంగా మాటాడలేక పోయాడు తండ్రి

మాట్లాడకుండా మెల్లిగా లేచి వెళ్ళిపోయింది తను నిశ్శబ్దంగా ఉత్తరీయంతో కళ్ళుతుడుచుకుంటూ బయ లేదారు శాస్త్రిగారు కూర్చుని లేవడానికి.

తరువాత తలి ఎట్లా అలంకరిస్తే ఎట్లా నిశ్శబ్దంగా చూస్తూకూర్చుంది పక్కింటి కాంతమ్మగారి వగలతో మెరిసిపోతున్న శాంతిని చూసి నా బిడ్డేనా అంటూ ఒళ్ళంతా కళ్ళుచేసుకు చూసింది సీతమ్మ. వెళ్ళిపోడుకు వెళ్ళేరి తన ఉనికినే మరచిపోయాడు కారెక్కి ఆ పల్లటూరి మోతుబరివైపుచూసి ఆ చూపులు భరించలేక దించేసుకొంది శాంతి. నల్లగా మెద్దులాగా ఉన్న ఆతని ప్రక్కనకుదవ్వు బొమ్మలాంటి శాంతిని చూసుకొని ప్రక్కకు తిరిగి కళ్ళు తుడుచుకున్నాడు రామశాస్త్రి.

"అంచా నేమ వ్వా కొడుక్కి తీటమా? పిల వాడు కుభంగా నిగనిగ లాడుతూ ఆరోగ్యంగా ఉన్నాడు ఈ సంబంధమే ఖాయమైతే మనకూతురు కలవారింటి కోడలవుతుంది" తనకు నచ్చిన దేవుళ్ళకు దణ్ణం పెడుతూ పలహారాల ప్లేట్లు అందించింది సీతమ్మ పెళ్ళి వారికి.

ఎకరం పొలమైనా అమ్మి కట్నం లాంఛనాలు వాళ్ళు చెప్పినట్లుగానే ఒప్పుకున్నాడు తండ్రి. జాతకం చూపించారు జ్యోతిష్యసిద్ధాంతిగారికి సిద్ధాంతిగారు అనుమానంగా చూశాడు శాంతి వైపు తండ్రి కంగారెక్కువయింది. చివరికి బాగానే ఉంది లేండి అంటూ తేల్చారు. ఎగాలు వేళాళు మాసంలో పెట్టుకొన్నారు రోజులు గిర్రున తిరిగాయి పెళ్ళి రోజు వచ్చింది ఇల్లంతా దుట్టాలతో, పిక్కాలతో కళకళ లాడుతోంది పందిరికి కట్టిన మామిడి తోరణాలు మంగళ వాద్యాలకు మురిసిపోతూ చల్లని గాలికి తలలూపుతూ అందమైన అమ్మాయిల కోసం కళవెళ పడుతున్నాయి శాంతిని తయారు చేయించడానికి తీసుకు వెళ్ళిది ముత్తయిదువ ఒడ్డాణం పెట్టుకుంటూ సిద్ధాంతిగారి పెళ్ళాం పిలుపుగా గదిలోంచి బయట కొచ్చింది వియ్యపురాలు పెరట్లోని మామిడి చెట్టు క్రింద కొచ్చి గుసగుసలాడారు ఇద్దరు

"కొంప మునిగి పోయిందనోయి శాంతిలావణాల మేత్తి బంధువులందర్నీ తోసుకుంటూ భర్త దగ్గరికి పరిగెత్తింది వియ్యపురాలు.

ఉగ్రుడై పోయాడు వియ్యపుడు సిద్ధాంతిగారిని రామశాస్త్రిని తిట్టి తిడుతూ గగ్గోలుగా అరవడం ప్రారంభించాడు. పనిచేమిటని మూగారు బంధువులంతా వెళ్ళి కూతురి మొదటి భర్తచచి పోతాడని పిండిట జాతకంలో. ఆ పెళ్ళికూతురి తండ్రి సిద్ధాంతికి పంచాంగ మిచ్చాడో జాతకం చూపైనా చెప్పలేదు ఎటాగైనా అడది గడపండి! సిద్ధాంతి భార్య మాతం" ఊ కొట్టలేకపోయింది ఇదేం పోయేకాలం మంట పిల్లాడు పిచ్చివాడిలాగా ఉన్నాడు"

గుస గుసలాడారు అమ్మలక్కలు. తండ్రి మామ్మడి పోయాడు. పెళ్ళి కళతో అలంకారంతో మెరిసిపోతూ గౌరీపూజదెస్తున్న శాంతి కనీళ్ళను అవుకో లేకపోయింది వియ్యాలవారు బాపజాగ్రాలు పెట్టుకుంటూ తరలిపోయారు.

ఆ అవమానం భరించలేకపోయాడు అభిమాన ధనుడైన రామశాస్త్రి తరువాత రెండు మూడు సంబంధాలొచ్చినా ఈ మాటనిని తిరిగిపోయ యి. ఆ దిగులుతోనే మంచమెక్కి సంవత్సరం కరక్కుండా కన్నుమూశాడు తండ్రి.

దిక్కు లేని పక్షమాయారు తల్లి. తమ్ము చదలు ఎవరో ప్రక్క ఊళ్ళో "టీచర్" ఉద్యోగం ఖాళీగా ఉందంటే రెకమెండింగ్ తీసుకోపోయినా అప్పటికేనింది ఆ ఊరి కరణంగారి పుణ్యమా అంటూ కొందరగా వచ్చింది ఉద్యోగం. తరువాత సంవత్సరం స్కూలు తరపునే "ట్రైనింగ్" తీసుకొంది లి ఏ వరకూ ట్రైనేట్ గా కట్టింది సాయంకాలం పూట పైపు చేర్చుకుంటూ ట్యూషన్లు చెబుతూ ఇంకొకరి సహాయంలేకుండా పోషించుకొచ్చింది కుటుంబాన్ని.

పట్టణంలో ఇలు అద్దెకు తీసుకుని ఆఫీసులో ప్రొఫిట్టుగా చేరింది శాంతి. మేనేజర్ శ్రీనివాసరావు కన్నకూతురుగా ఆదరించి గ్రేడు పెంచారు ఉన్నదాంట్లో పేక్షు పైంగా బాలుగేళ్ళు వీసి గొడవలులేకుండ గడిచిపోయింది.

ఒక రోజున ఆఫీసు నుంచి పెపుకొస్తూ కాశీబాబు ఆఫీసరుకిచ్చి ఆలస్యమయిందని కొంటూ గబ గబా ఇంటికిచేరింది శాంతి హాల్లో ఎవరో యువకుడితో తల్లి మాట్లాడటంచూసి పెరటినుంచి ఇంట్లోకి వెళ్ళింది. రాధి కాఫీ కలుపుతోంది.

ఎవరే రాధి వచ్చింది? మెల్లిగా అడిగింది శాంతి

"మా కెమెస్ట్రీ లెక్చరరు మూర్తిగారే అక్కయ్యా త్వరగా రావే కబుర్లు చెప్పుకొందాము" పంచదార డబ్బా పట్టుకో పారేసి చేతులుకడుక్కుంటూ తొందరపడింది. మొఖం కడుక్కుని చీర మార్చుకొని హాల్లోకెళ్ళి కూర్చుంది.

కాఫీ గాములు ఇంకా ఎవరూ తీసుకోలేదు.

కాఫీ తీసుకోండి చల్లారిపోతుంది గ్లాసు అందుకుంటూ నిశితంగా చూస్తూ అంది శాంతి.

మీకోసమే చూస్తున్నాం స్విప్ చేస్తూ అన్నాడు మూర్తి

పిల్చుమని చుట్టాలులే అక్కయ్యా! అమ్మ ఇంచాక చుట్టరిక పంచాంగం తిరిగేసింది లి. మళ్ళీ తిరగెయ్యకింలా ముందే జాగ్రత్తకోసం చెబుతున్నాను. కిలకిల నవ్వింది పంధొమ్మిది వసంతాలు చవిచూచిన రాధి.

శ్రుతికితిపారు ముగ్గురు. మూర్తి తండ్రి చలపతిరావుగారు ఆ కాలంలో పేరుమోసిన స్ట్రీడరు దయార్ద్ర హృదయుడు బీదబాళ్ళ పాలిట కల్పవృక్షము చలపతిరావుగారు వచ్చిపోయే అతిథి అభ్యాగతులతో కిటకిట లాడుతుండేది ఆయన రెండతస్థుల మేడ ఎంత లేదన్నా యాభయిమందిదాకా భోజనం చేస్తుండేవారు ప్రతిరోజు తండ్రి బుద్ధుల్న స్నేహంటి నీ పుణికి పుచ్చుకొన్నాడు మూర్తి తల్లిరూపము తండ్రి గుణగణాలతో కాలేజీపిల్లల లెక్చరర్లో తల్లోనాలికయాడు చలపతిరావుగారు కుల భార్య రూపాన్ని చూసుకొనిమురిసిపోతూ ఉండేవారు మూర్తి పదవయేట తల్లి మరణించిదిట మోత్త విధవాపిడ పెంచుతోందిట" రాధి సమాచారాలు అందచేస్తూ ఉండేది.

వన్నగా పేలిగా ఈనాటి 20వ శతాబ్ది పుయువకులలో మూర్తి మేటివాడే ఎగిరి పిచ్చాడు పేలగా అడపిల్లలాగా ఊరికి గ్రిందపడిపోయే లావుగా ఉన్నవాడు మా కెటెల్లాంటి కాలేజి స్టూడెంట్సుకి పరుగు అగగట్టి వాడో శాంతి తనలోతనే నవ్వుకుంటుంది మూర్తి అమాయకత్వాన్ని చూసి తన వాతావరణ గాడు పిరి చయం పెరిగిపోయింది మూర్తి శాంతి కుటుంబాల పరిచయ మూర్తి విధవ మేనత్త ఎంతో ప్రేమగా ఆదరంగా మాటాడేది ఇల్లిదగ్గరలేమో మరి మరి రాధను తీసుకెళ్ళి తన బదలగారి వగలతో అలంకరించి చూసుకు సిపోయేది ఇవిడ. శాంతి అప్పుడప్పుడు వెళుతూ ఉండేది అంతమ్మలు మరచిపోయి "చెల్లెమ్మా" అంటూ ఆదరంగా మాటాడేవారు చలపతిరావుగారు.

ఇవా మూర్తి పరేశరి ప్రతిరోజూ బదుగంటలకల్లా వచ్చేవాడు రాధికు ట్యూషన్ మాస్టరి లేని కొరత తీరిపోయింది పిచ్చా పాటి మాటాడి పదుగంటలకల్లా వెళ్ళిపోయాడు. ఛెస్

(మిగతా 4వ పేజీలో)

పట్టాభిషేకం

మళ్ళీ యిన్నేళ్లకు మా పవ్వాలు వచ్చి తను బి ఏ ప్యాసయినట్టుచెప్పాడు. నేను మొదట గుర్తించలేదు. చాలాకాలమయిందాయె మరి!

మన విశ్వవిద్యాలయం వాళ్లు డిగ్రీ లెట్రా యిస్తున్నారా అన్న అనుమానం యిప్పుడు వాకుపూర్తిగా తీరిపోయింది. మా పవ్వాలు గూడా డిగ్రీ తీసుకున్నాడు గదా కర్మ! వాడికేమ పట్టవగ్గాలు లేవు మా పవ్వాలని యెందుకంటున్నానంటే చిన్నప్పుడు వాడూ నేను చాల్లా పూళ్ళో ఒకబడిలోనే చదివినాము. మీకు తెలియదనుకుంటాను వాడి చెరుగున్న నా ళ ఉ ది దూ సువ్వాలూ అని పిలుస్తూండేవాళ్ళు దూరంనుంచి చూస్తే ఒక పిచ్చసువ్వా మెల్లగా తిరుగుతూ వస్తున్నట్టో కొంచెం దగ్గర్లోకి వచ్చినాక ఒకడ్ముడు దొర్లుకొస్తున్నట్టో అనిపిస్తుంది ఇది వంకెరుగని వాళు గూడా వాడ్డుడు పోల్చుకోవచ్చు. పవ్వాలువయస్సెంతో నన్న డిగి నా వాన్నడగివా మీకు తెలియదు. నాకు తెలిసినా చెప్పను హెచ్.ఎస్ నీ మీద విసుగువచ్చి దానికి విడాకులిచ్చి మళ్ళీ పదహారేండ్లుండేటట్టు మెట్రికుచేసిన పరిధిక్షిట్లో వేయించాడు. అంతవరకే నాకు తెలుసు కడపుడెన్నేళ్ళరా అనడిగాను ఇరవై మూడు నడుస్తోంది మా మ య్యా! అన్నాడు. కొందరికి వయస్సు విచిత్రంగా వెళ్ళ నడుస్తూ వుంటుంది తిరగళలుగా వుండాలని కొందరనుకుంటారు మా పవ్వాలెటువంటి పరిస్థితుల్లోనూ తన వయస్సును పాతికకు దాటనీయడు ఈమధ్య ఒకవాడు కనబడిమధ్య భారత్ యింటర్మీడియట్ పరీక్షకెళ్లాను మామయ్యా అన్నాడు. వాడికడో అలవాటు నన్నట్టూ పిలవడం కొందరెరుటి వాళ్ళను పెద్దవాళ్ళలో కలిపేసేసే తాము చిన్నవాళ్ళమే నన్నట్టు తృప్తిపడ తూంటారు. ఇదొక తత్వం వాకు నవ్వు వచ్చింది. వాడి వయస్సు కొంచెమటో యిటో నన్నట్టు కాయపుష్టిగల లిక్కమొహం వేసికుని నిలబడ్డాడు. పవ్వాలు ముందు జట్టు ఆ సాయంకాలం గాలికొక విధంగా కదిలింది.

శోభనాదులయిన తర్వాత సంభాషణలో పవ్వాలకు మావూళ్ళో హైస్కూళ్ళో ఉద్యోగమయిందని తెలిసింది. "పవ్వాలకుద్యోగమా? పైగాఉపాధ్యాయుడా? అయినా యీ జిల్లా పరిషత్తువాళ్ళు శిక్ష

చీకటి కోణాలు

(శివ పేజీ తరువాయి)

కారస్పూరుగా అడుగు వేయుకున్నారు రాధ తల్లిగారు.

ఆయుద్ధ్యా శాంతి దిగులాపాటుకు ప్రాయశ్చిత్తమిచ్చింది. "వదలకుంటేకూడా" పని చేస్తుకుంది చాలారోజులు. రాత్రిళ్ళు విపరీతంగా మన్నూపుడేది, కైముకేక పెట్టి పోరుపెడుతున్నా వెళ్ళదానికి సమయం చిక్కేదు శాంతి-సీతమ్మకు కూడా రాత్రిళ్ళు చలి, జ్వరము రావడం మొదలు పెట్టాయి. గజ, గజ వణికిపోయేది, జ్వరంలో తండ్రితో మాట్లాడుతున్నట్లే పలవరించేది. తల్లి మహాశాధ్ర తూస్తూ మరింత ప్రుంగి పోయి కొక్కి కొక్కి ఏడ్చేది శాంతి. ఎన్నిశాస్త్రాలు అట్లా గడిపిందో, జ్ఞాపకాల బాధపోట్టుతో గుండె తూటు పడిపోయింది. తత్ఫలితంగా సవసాచి కంకణముండి గంభీర సంగీతం పాడే దేవతవత్తుంలాగే అంగు, అంగుల దగ్గు కాపురంలో కెరిగిపోయింది.

అదిగా తీరం తీసుకున్నరోజు. అప్పుడు పోగా ప్రతిపాదనకన్నా ఎక్కువ మిగిలింది డబ్బు. తల్లికి "ట్రీట్ మెంటు" ఇప్పించాలనుకొంది గట్టిగా. మర్నాడు ప్రొద్దున్నే ఆఫీసుకి వెళుతూ శాంతి ప్రక్కఇంటివారికిచ్చి బయలు దేరింది శాంతి గవర్నమెంటు హాస్పటల్ కు.

"నీ అమ్మగారికి మలేరియాజ్వరము. మనిషిని పీల్చి, పిప్పిచేస్తుంది. బాగుగు రోగులు హాస్పటల్ లోనే ఉంచేమంచిది" అంటూ అడ్మిట్ చేశాడు డాక్టర్ తన శక్తిని పరిస్థితిని కూడా చూపింది శాంతి మీరు ఉద్యోగం చేస్తున్నారా? డాక్టరు అనుమానంగా ప్రశ్నించాడు.

"ఆ తైపిస్టు పనిచేస్తున్నాను" ముక్తసరిగా జవాబిచ్చింది. అయితే డాక్టరు చాలా వేపటివరకూ మీరు పనిచేయవలసిఉంటుందా?

విముగ్గాచూసింది శాంతి. శాంతిమనో భావాన్ని గుర్తించినట్లుగా "అదిశాదమ్మా నీకు టి.బి వచ్చే మాదనలు ఉన్నాయి. ప్రమత్తం లేకగా సేయండి ఉద్యోగమానివేసేసే మంచిది. మరి కొన్నిరోజులు పోతే మరింతఉద్వత్తంకావచ్చు. అప్పుడు పరిస్థితులు తెస్తు చేశాడు డాక్టరు.

ఎప్పటికీ అయించుకొని, ఇంజక్షనులు రాయించుకొని, తల్లిని అడ్మిట్ చేసి, ఆలోచన్న పలయాన్నుంచి తప్పించుకొన వాడికి నిశ్చయత్నం చేస్తూ రిక్షాలో పడి ఇంటికిదిరింది శాంతి.

ఇంటికాలుపులు తీసివుంటటం చూసి ఆశ్చర్యపోయింది.

ఇదేమిటిరాధి అప్పుడే కాలేజి నుంచి వచ్చేసిందా? మెల్లిగాపడిచింది ఇంట్లోకి.

ప్రక్కమీద కళ్లుమూసుకు పడుకుంది రాధి. బట్టంతా చెదిరిపోయింది. చీర కుచ్చెళ్ళు అస్వస్థంగా పడిఉన్నాయి. కన్నీటిధారలు తళుక్కున మెరుస్తున్నాయి. ఉపూరైన నిసాల ఉద్వేగాల వెలయేటికి చెలియికట్ట కట్టలేని చిరు చిరుపవ్వుతో, కెలాగా తిరిగేశాధేశా" ఆశ్చర్యపోతూ తట్టలేపింది తను.

"అక్కా" బావురుమంటూ తలకానికి చేతులు వేసి వెక్కివెక్కి పోయింది ఇదేమిటి రాధి! ఏంజరిగింది? ఎవరేమన్నారు ప్రశ్నలవర్షం కురిపించింది.

వెక్కుతూ వెక్కుతూ చెప్పింది ఆ పాటి సంభాషణ, మామూలుగానే కాలేజి కెళ్ళి ఇంగ్లీషు లెక్చరరు పట్టుపిరియడ్ లెక్చరిస్తుంటే తమశ్రద్ధగా రాసుకుంటుంటే వెనకనుంచి వచ్చిగా గోల ప్రారంభమయింది.

రాధిశామూర్తి ఎవరురా? గట్టిగా అరుగురుగా హేళనగా అరచాడు ఒకడు. ఇంకొకప్రబుద్ధుడు గట్టిగా అరుపు వేసాడు. హేళనగాస్వార్థవిద్యార్థులు, ఆశ్చర్యంగా తలతిప్పి చూసింది రాధి. గోడలనిండా "రాధి శామూర్తి" వల్ల విమనిపోగ్గు వెక్కిరించింది ప్రొద్దుటినుంచి కాలేజిలో తనపేహితురాళ్ళు తనచుచూసి ముసి ముసినవ్వులు నవ్వుతోంటే ఏమిటో అనుకుంది తను. తీలాగా పువ్వు, మాలతి మాధవిమాటలు గుర్తుకువచ్చాయి. కళ్ళుతిరిగిపోయాయి ఇంతలో వస్టుఫిరియడ్ ఓవర్ అయింది. స్నేహితురాళ్ళు చూపులు విద్యార్థుల కిసిలింపులు భరించలేక కిటికీలో ఇంటికి పరిగెడింది

దెబ్బమీద దెబ్బలు, శాంతిహృదయం బాధతో విలవిలలాడింది. చెల్లెల్ని నమ్ము కాయించి అన్నం పెట్టిందేకాని "శాంతి మనకు ఎంత అనిర్వచనీయమైన బాధ అనుభవించిందో".

తండ్రి పోవడం, తల్లి అనారోగ్యం. చెల్లి పరాజయం తన టి. బి శాంతి మనస్సు గజబిజి చేసేశాయి.

నిజంగా భగవంతుడింత కరుడుగట్టిన గుండెకలవాడోకాస్పిలుకట్టి తలవాచిన జ్ఞాపకే సమ్మెపోట్లు నడిపైకిత పానువులో. నవభావకుసుమాలకల నుండ్యం ఏలాడుతూ స్టైలాస్ చేంలో ఉరుక్కుంటూ విరహవేదన అనుభవించేవాళ్లకు తెలియదేమో ఈకష్టాలు భరించలేక పోయింది. నిర్మలనది జలాల్లో రాతి ముక్కపేసి కల్లోలపరచినట్లుంది రాధ హృదయం. కాలేజికి వెళ్ళటంలో వెళ్ళ వని మొండివట్టు బట్టింది

చివరకు అక్క గంభీర, హృదయనవచనాలతో ధైర్యంతెచ్చుకొని బయలు దేరింది. మూర్తి ఇంటిగాయాలకే రావటం మానేశాడు ఎప్పుడైనా కాలేజిలో మాత్రం మాట్లాడుకుండేవాడు. రాధతోపూర్తిగా మానేశాడు,

కారణం తెలియక తల్లిమాత్రం "మూర్తి ఇటురావడం లేదేమే"అంటూ అడిగేది

ఆ ఏమైనా పస్తు ఉన్నాయోమోలే "మరోరోజుకు కాలివ్వకుండా తప్పకు తిరిగేది శాంతి. తల్లి ఆరోగ్యం కొద్దిగా కుదుట పడటం ప్రారంభించింది. మొత్తా నికి మామూలుకన్నా ఎక్కువయింది శాంతిదగ్గు.

రాధి దినచర్య మారిపోయింది ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్టుగా ఉండేది. ఎక్కువగా ఎవరితో మాట్లాడేది కాదు. ఎప్పుడైనా అడుగుతే చిరునవ్వుతో తప్పుకునేది. శాంతి కళ్ళల్లోంచి నీళ్లు కెంపలమీదగా జారిపడేయి.

"కాస్త ఆసిట జరుగమ్మా" రిక్షావాడికేకతో ఈలోకంలోకి వచ్చింది శాంతి

పంపుదగ్గర అమ్మలక్కలందరూ లోకాభిరామాయణం మాట్లాడుకుంటూ నీళ్ళు పట్టుకుంటున్నారు. పగలంతా సామ్య విహీనుడైన ప్రభాకరతీక్షకరణ పక్షుడాయనికి పేలాలగా పెగిరిపోయి చల్లని పిల్లగాలులు పీల్చుదామనికై మిగారు బయలుదేరారు ముఖతీవులు పక్కింటి శాంతమ్మగారు గానవల్ని చీరలు పేరం చేస్తాంది. యజమానురాల్ని చూసి తోకాడించుకుంటూ వచ్చి పంతోషంతో కాళ్ళపైకెత్తి ఒక్క దూకు దూకింది. శాంతి మీదకి చిచ్చారి టామి.

దాన్ని చేతుల్లోకి తీసుకొని అప్పుడే ఇంటి దగ్గరికొచ్చాడు అంటూ గుమ్మం ఎక్కింది. రాధ జాజి సందిరి క్రింద మంచము వేసుకొని ఏదో చదువుకుంటోంది. తల్లి పొట్లకాయకూర తరుగుతూ కూర్చుంది

ఏమే అమ్మాయి ఇంత అలవ్యమయింటే ఏడవ్వోపోంది. అంతవరకూ కూరుకుకోసం గుమ్మంతగ్గరికి కుర్చుని ఎదురుచూసి, చూసి విసుగు చెందింది సీతమ్మ.

ఆ పైపుచేసే కాగితాలు ఎక్కువగా ఉంటే కాసేపుకూర్చుని తీసుకొన్నమ్మా" చిన్న అబద్ధమాడి పెరట్లోకి నడిచింది

"ఏమి ఉద్యోగాలో ఏమిటో తల్లీ! పెళ్ళిలు ముక్కలుచేసుకొని ప్రొద్దుటి నుంచి పాయంకాలందాకా ఆడపిల్లవు పంపాదించనట్లు వచ్చింది, అమహాశాజే ప్రతిక్షణం "గొయిక్కుంటూ పరలోకంలోఉన్న భర్తను తలచుకొంటూ కళ్లొత్తుకుంది సీతమ్మ.

తొమ్మిదిగంటలకల్లా భోజనం చేసి ప్రక్కలు పరిచింది రాధ. సీతమ్మగారు పురాణం వినడానికి అవధాన్లుగారింటికి బయలుదేరింది.

ప్రక్కమీదకుచేరి కన్నీళ్లను ఆపుకోలేకపోయింది శాంతి.

ఏమిటే అక్కయ్యా పాయంకాలం పంచి అలాఉన్నావేం. నాకు చెప్పవూ తలెత్తి అక్కకళ్లలోకిచూసి గాఢంగా నిట్టూర్చింది రాధి. నాన్న గుర్తుకువచ్చి వుంటారు కాబోలనుకొంది, తమ కూడా లైటార్పి తలువేసి వచ్చిపడుకొంది రాధి.

రాధి! నేనొకటి అడుగుతా నిజంచెబుతావుగదూ! శాంతి ప్రక్కకు ఒత్తిగిలి రాధదెసకి తనవెడిలోనికి తీసుకుంటూ అడిగింది శాంతి.

"నీకన్నా ఎవరున్నారక్కా!ఏమిటో అడుగు చెబుతాను" తనలో అంతగా అడగవలసిన ప్రశ్నేముంది అనుకుంది రాధ.

మూర్తిగురించి నీఅభిప్రాయమేమిటి? అనుకొని తడిపడుగుప్రశ్నకు బిత్తరపోయింది రాధ.

"అంటే ఏమిటక్కా నీఉద్దేశం"

"ఉద్దేశం. గిద్దేశంకాదు నే అడిగిన దానికి సూటిగాచెప్పు" కర్కశంగా శాంతస్వభావాన్ని మర్చిపోయిందిశాంతి

"అక్క ఆకారణంగోపానికి భయపడిపోయింది" రాధ

"మంచిపాడే" ముక్తసరిగా జవాబిచ్చింది

అంటే నీవు మూర్తిని ప్రేమిస్తున్నావా? చాలా సమ్మదిగా అడిగింది అనుకొని తప్రశ్నకుతికమళపడింది రాధ తనకు పెళ్ళిచేయాలని అక్కఉద్దేశమా మాస్టారు ఏమన్న అన్నారా? ఎటూ తేలలేదు రాధకి.

మాస్టారు ఏమన్నా అన్నారా అక్కా మేస్టారు ఏమీఅనలేదు ఊరికేఅడుగుతున్నాను నీఅక్కయ్యకి చెబుతావు కదూ! గద్గదికంగా గొంతు లొంగుపోయింది శాంతి

అక్కచేష్టలు ఏమీ అర్థం కావడంలేదు రాధకి, ఒకసారి కోపము. మరొకసారి దుఃఖము మొత్తానికి ఏదో జరిగి ఉంటుందనుకొంది

ఊ చెప్పు రాధి

నామనసునీకు తెలియదాఅక్కయ్యా మూర్తిని ప్రేమించడమేకాదు ఆరాధిస్తున్నాను. అయినా అంతస్థులు మరచి పోలేదు అక్కా! కాని అక్కయ్యా జీవితంతా స్వార్థపరురాల్ని కాను నాకూ పెళ్ళి నిశ్చయంగా పెళ్ళిచేసుకొని సుఖంగా కుటుంబానుకొని" ఉద్విగ్నంగా తేలిపోయింది రాధి.

చెల్లి మాటలకు అశ్చర్యపోయింది నాడదేశం అదికాదు రాధి! ఈమధ్య నీ ప్రవర్తన చూస్తుంటే నీవు దేనికోసంతో బాధపడ తున్నట్టు అనిపిస్తోంది, నీమనసు కన్నా కావలసిందేముంది. మనమనతెలుసుకుని మార్గం పెనుకుదామనుకున్నాను లాధి! నీవుమాత్రం ఒక మాటివ్వాలి మనమా! మూర్తి ఎటువంటివాడైనా సర్దుకుపోవడం నేర్చుకో. నీమీద.....

తుఫానులా లేచి నుంచుంది రాధ ఆయోమయంగా చూసింది,

ఇహ రాత్రే అక్కయ్యా! నీకు మరీ పిచ్చి పిచ్చి ఆలోచన్లు ఎక్కువైపోయాయి. నేను కాసేపు చదువుకుంటాను నేను దగ్గరుంటే మరి పిచ్చి ఎక్కుతున్నట్టున్నది

జవాబుకి ఆగకుండా గదిలోకి వెళ్ళిపోయింది.

గాఢంగా నిట్టూర్చింది శాంతి. అమ్మ వస్తూనే నా మనస్సును కళ్ళాంచేసి లాగింది. నిన్నుచూసిన మొదటి చూపులోనే నా జాదానపడించింది. కాదనకు శాంతి రాధ అంటే ఆపేక్షగాని ప్రేమ లేదు. అందరూ నన్ను రాధిశామూర్తి అన్నారు. కాని నేను మాత్రం శాంతి మూర్తి అని నా హృదయంలో చెప్కోగాను. నీ అభిప్రాయం చెప్పకాంతి. రాధకి మంచి సంబంధంచూసి వివాహం చేసే బాధ్యత నాది.

మాటాడలేకపోయింది తను, తనపై ప్పుడూ మూర్తిని కలలోనైనా ఆశించలేదు తన మాటలో ఎప్పుడూ ఏమీ ప్రవర్తించలేదు. మూర్తి తనను ప్రేమిస్తున్నానని ఎట్లా అనుకొన్నాడు. రాధ! రాధ తనచెల్లెలు! అదికోసమనుకుంటామన్న పని న్ని తను అందుకుపోవడమా? తన దగ్గు సంగతి ఏం పట్టించుకోలేదే! టి.బి. అని అనుమానించలేదు కూడాను? తన ఈ రోగంతో, కుళ్ళి, కుళ్ళి చస్తుంటే తనతో సంసారం ఏంచేస్తాడు మూర్తి నాన్ని. అమ్మ చెలెలు గిర్రున తిరిగారు మస్తిష్కంలో ఆవేశంగా ఒక్కసారి నుంచుంది తను.

"క్షమించండి మూర్తిగారు నాకు అటువంటి ఉద్దేశ్యమే లేదు. ఏమైనా మీకు నాలో అటువంటి భావాలు కనిపిస్తే క్షంతవ్యురాల్ని" లేచినుంచుంది శాంతి.

ఫ్లీజ్వన మినిట్ కూర్చోశాంతి ఒక మాటు "చెయ్యి పట్టుకోబోయి" తిసేసుకున్నాడు.

తికమకగా చూసింది మూర్తివైపు తన శాంతిస్వభావానికి నొచ్చుకుంటూ తిరిగి కూర్చుంది శాంతి.

నిజంగా నీకా ఉద్దేశ్యమే లేదా శాంతి? మీ తల్లి చెల్లెల్ని తప్పకుండా కాపాడేభారం నాది. నీకంత ఇష్టంలేక పోతే బలవంతంలేదు. అన్ని అనుకొన్నవి జరుగవుగా!

మూర్తి బాధగా ఒక్కొక్కపలుకే ఒత్తి పలుకుతూ మాట్లాడాడు "తనకు మొదటిభార్య పోయాడు" అన్నిజ్యోతిషం గుర్తుకు వచ్చింది శాంతికి. తనకు రెండు పెళ్ళిళ్ళా? అందులో మూర్తి మొదటి వాడా? భయంతో కంపించి పోయింది.

సరే పెళ్ళా మా? బయలుదేరాడు మూర్తి.

ప్రతిశామరా భగవంతుడా అనుకుంటూ లేచిందితను. తనకా ఉద్దేశ్యమే లేకపోతే తనమాత్రం ఏం చేస్తుంది మూర్తి కట్టుకున్న మేడలో తన భాగ్యరాలు. ఎవరు తిమకొన్న గోతిలో వాళ్ళే పడతారు. శాంతి కసిగా నవ్వుకొంది.

రాధి అమ్మ వచ్చింది కాళ్లూలు పిలుస్తూంది తలగడ అంతా పెచ్చ గన్నీటితోతడిసిముద్దయిపోయింది రాధ లేచిందేమో తలుపుతీసిన చప్పుడైంది. కదలబుద్ధి కాలేదు. రాధ అక్కగదిలోకి తొంగి చూసి నిద్రపోయిందనికొని వెళ్ళిపోయింది.

ఏదో గుర్తుకు వచ్చినదానిమల్లే లేచి కూర్చుంది. శాంతితలంతా ఆలోచన్లతో బరువెక్కిపోయింది ఏదో నిర్ణయించుకొన్న దానికి మల్లె తూలుతూ నడచింది, టేబిల్ దగ్గరకు.

* * *

జవరాలి పెదవులలోని లాగోదయంలా కళ్ళున్న తెల్లవారింది. "అమ్మా నాకు తీసుకోండి" వెంకమ్మ కేకలో రాధకు మెలుకువ వచ్చింది ఇంకా అప్పుడప్పుడే చీకటి రాగిని ఓడించి తన తల్లిని ఏమిట ముసుగులో దాచడానికి ప్రయత్నిస్తోంది ఉషాబాల. శాంతమ్మగారి పాలేరు వీరన్న గొడ్లకు గడ్డివేస్తున్నాడు. తల్లివాకిట్లో కళ్ళాపుగానాలు చల్లుతోంది.

లేవవే రాధా! అక్కయ్యని లేపు మళ్ళీ ఆఫీసుకి వెళ్ళక్కర్లా! కళ్ళాపు చల్లి నకిటు తలవికి పెడ్తూ అంది సీతమ్మ.

నిద్రపట్టక అటు ఇటూ దొర్లి బద్ధకంగా లేచి బట్టు విరుచుకుంది రాధ.

రాధి! అక్కయ్యేదీ? లేచిందమ్మా వెళ్ళిందా ఏమిటి? అప్పుడే గదిలోంచి బయటకొస్తున్నసీతమ్మ కేకేసింది

ఇప్పుడేగా అమ్మ అక్కయ్య లేవలేదంది తను చూస్తూఉండగా అక్కయ్య లేవలేదేలు. రాధకు గుండెదడ బయలుదేరింది రాత్రి అక్కయ్య మాట్లాడిన మాటలు గుర్తుకు వచ్చాయి. గబగబా నడచి రి గదిలోకి.

అక్కయ్య ప్రక్కంత నలిగిపోయింది కంగారుగా అటూఇటు వెతికింది, రాధ గాలికి కిటికీ మీదున్న పేపరు ఎగిరిరాధ కాళ్ళ దగ్గరకొచ్చి పడింది. వణికే చేతులతో విప్పిచూసింది. అక్క యా వాసింది

రాధి

నన్ను ఏవో మాటలు మాట్లాడాను ఏం మాట్లాడాడో జ్ఞాపకం గుర్తులేదు మనస్సు కష్టపెట్టుకోకు. నిన్న పొయింట్ మూర్తిగారితో మూర్తి ఎవ్వరికి ప్రేమించివా నీకు తప్ప ప్రేమతో నీ పాడ్డి చేసుకోవడానికి ప్రయత్నిస్తానను కొంటాను. నాకు టి. బి. తెలుసా? ఇంతవరకూ నీకుగాని అమ్మకుగాని చెప్పలేదు ఇప్పుడు చెప్పకతప్ప అదు ఈ టిబి రోగినిపెళ్ళిచేసుకోనిమూర్తి వేసుకుపడతానని అన్నాడు చెప్పు ఇప్పుడు మూర్తి అభిప్రాయం తెలిసిందా నాపిచ్చిరాధి!నువ్వయితే ఏం కోపయితే ఏం నీ సుఖం కోసం నిరంతరం తాపత్రయపడే నేను నీకన్నిటిని చూడలేను కనుక నా మీద ఏ మాత్రం మీ అక్కరి గౌరవమున్నా నా మాటకు విలువ నిచ్చి వివాహం చేసుకుంటారనుకుంటాను నా యీనిష్కల్మష మైనమనుంగళమాత్రధారణకి వాంఛిస్తూ నా నమస్కారము-అక్కయ్య శాంతి.

నేనూ-నాదేశం

1942 ఆగస్టు 9 ఉద్యమం

విద్యార్థిగా, యువకుడిగా ఆ కాదు, రాజకీయ చైతన్యంలో అంకురించింది దేశస్వాతంత్ర్యంపట్ల మా బాధ్యతలు కర్తవ్యం ప్రేరేపణ జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి మాతృదేశంపట్ల పెరపేర్చ పలవిధ విధ్యుక్త ధర్మాలుకొన్ని ఉన్నాయ్ సంఘం కుటుంబం మా చుట్టూ అల్లిన వలయం, బంధాలు కొన్ని ఛేదించ వలసిన అవసరం ఉంది. అందుకు త్యాగం, సాహసం, ధైర్యం కావాలి. కర్తవ్య ప్రేరేపితమైన మీరు యీ అవధుల్ని అధిగమించి స్వాతంత్ర్యంపథంలోకి ఉరకండి. మీ కోసం కాలం వేచి ఉండదు. మీకు మీ బాధ్యతలు పెరపేర్చకపోతే చరిత్ర ఉపేక్షించదు. కావిన సంకెళ్ళు ఛేదించనిదే మీకు గౌరవప్రతిష్ఠలు చేకూరవు అభినందనీయులుకారు.

ఏ మాత్రం ఉపేక్షాభావంతో ఉన్నా, మీరు బరువులుగా, నిర్వీర్యులుగా, దద్దమ్మలుగా, దేశమాతకు బరువైన సంకెళ్ళుగా పరిగణింపబడతారు. ఒక్కసారి చరిత్ర పరికించండి. స్వాతంత్ర్య పోరాటంలో పమిధలై ఎట్లా యువ జనులంతా తమ రుధిర ప్రవహములు ప్రవహింపజేసి వారి వారి దేశాలను విముక్తి కావించుకొన్నారో ఎటు వంటి పాహసాన్ని ప్రదర్శించారో - వారి పేర్లు ఆ యా స్వాతంత్ర్య దేశచరిత్రలలో మహద్గాతరాలతో లిఖించారో చూడండి. చరిత్ర ప్రసిద్ధమైన దేశంలో మీరు జన్మించారు. మహాపురుషుల్ని గన్న దేశమిది గొప్ప సంస్కృతి గల దేశమిది. దీనికి వారసులు మీరు ఈ దేశంలో జన్మించి గొప్పదనాన్ని పుడికి పుచ్చుకొన్నారు.

మీపూర్వీకులు, పట్టుదల అనన్యత్యాగాలవల్ల దేశమాత మిమ్ముల్ని చూసి గర్వపడేలాగు చేయండి. ఝాన్సీలక్ష్మీ బాయి, కుమార్ సింగ్, బాలగంగాధరతిలక్, లాలా ఎందరో అదర్శ వీరుల్ని గన్నతల్లి మీ భారతభూమి. భగత్‌సింగ్, చంద్రశేఖర ఆజాద్ లాంటి వీరవీర యువకులాళి వారసులు మీరు. మహాత్మాగాంధీ మళ్లీ చంద్రలోకం నుంచి హర్ లాల్ నెహ్రూ. వల్లభాయిపటేలు ఆంధ్రకేసరి, ప్రకాశం లాంటివారు ఈ వాడు మీజాతీయవాయకులు వారు అడుగుజాడల్లో యావత్ భారతం కదిలి ముందుకు పాగిపోతుంది. స్వాతంత్ర్య సాధనకు ఎలలేని త్యాగాలు చేయవలసిన అవసరం ఉంది. జాగుచేయకండి.

కథాగాన ప్రకాశిక

(శివ పేజీ తరువాయి)

చున్న ది! స్వర పాన ము లమళా ఖా ను కూ ల ము గా ఎంతవరకు నిలువవలెనో రాగాలాపన మెంతవరకు చేయునో సాహిత్యభావము రసవనకముగనుండునో ఆ విధముగ గాంధర్వతత్వమును శీర్ణంచచేసికొన్న వారు ఆశుశీలురు! గా న ము అనుగానము! విపరీతగా అగాయన పాడగలలో మండి మిగుల శ్రావ్యముగ కథాగానము జరుగుచున్నది! వారు స్వరూపులు! అ వ ర గంధర్వుల వలె మండిరి! కనుకనే కథాగానము శ్రావ్యమయ్యును దృశ్యగౌరవమును కూడ అందుకొనినది! వారి రూపములు కృత్రిమములు కావు! సర్వలక్షణ సంపన్నులు! మధుర మధురముగా సుస్వరములెంత ద్రుతశాలమునందైన వారి కథనము నుండి మధురసవంతవలె నిస్వార్థములగు చున్నవి! కథా నాయకుడైన శ్రీరామచంద్రునకు ప్రతివిధమునలవలె నడిచి! పరహితచిత్తులై వారొనర్చు కథాగాన ము విద్యజ్ఞానమహాత్మ్యులకు శవణామృతముగ నుండెను అదిపవిత్రకరి! వారు కథాగాన అతకార్యములు! ఇక చెప్పవలసిన దేమి యుండుము! పతివడినది! ఋషులు తమ ఎంతోపమును గాయనులను సన్మానించుటతో ప్రకటింపతలచుకొనిరి! ఒక ఋషి జలకలశమును బహూకరించెను! మరియొకరు వస్త్రము కొనసగెను! మరొక ఋషి కృష్ణజినమును అర్పించెను! అటులే ఇంకొకరు యజ్ఞసూత్రమిచ్చిరి! ఇంకొక ఋషి కమండలువు సమర్పించెను! సమిధాహరణమునకు సాధనమైన కుఠారమును మరియొక ఋషి ప్రదానము చేసెను! మరొకడు ఋషి కాషాయవస్త్రమును ఉత్తరీయమును బహూకరించెను! ఇది సహృదయ ప్రతీకము అదాంము.

వాల్మీకి మహర్షి ఆ పిల్లల చాతుర్యమును గ్రహించి కొన్ని దినములకు మహారాజశ్రీ రామచంద్రుని సభకు పంపించెను! ఆ సభలో శ్రీ రామచంద్ర మహారాజు అశ్వమేధయజ్ఞ సమయ సభలో మిగిల